# దూరం

-ప్రవీణ

ఆ రోజు మధ్యాహ్నం హాఫ్‌డే లీవ్ తీసుకుని త్వరగా ఇంటికి వచ్చింది శ్యామల. పిల్లలు స్కూలు నుండి ఇంటికి రాగానే వాళ్ళకు శుభ్రంగా స్నానాలు చేయించి చక్కగా ముస్తాబు చేసింది. తనుకూడా త్వరగా రెడీ అయి భర్త కృష్ణమూర్తికోసం ఎదురుచూస్తూ కూర్చుంది.

అప్పటివరకూ వీళ్లు సందడి సందడిగా తయారవడం పరిశీలనగా చూస్తున్న శ్యామల అత్తగారు జానకమ్మ ఇక ఉండబట్టలేక-

"ఎక్కడికో వెళ్తున్నట్టున్నారు? ఎక్కడికేమిటమ్మాయ్?'' అని అడిగింది.

ఆ ప్రశ్న వినగానే అప్పటివరకూ ప్రసన్నంగా వున్న శ్యామల ముఖంలో కాస్త చిరాకు కన్పించింది.

ఇంతలో కాలింగ్‌బెల్ మ్రోగడంతో 'హమ్మయ్య సమాధానం చెప్పడం తప్పిందన్న ట్లుగా' లేచి వెళ్లి తలుపు తీసింది.

కృష్ణమూర్తి లోపలికి వస్తూనే రెడీగావున్న వీళ్ల నుచూసి-

"ఓ మీరంతా రెడీ అయ్యారా! నాదెంత ఒక పదినిముషాలు'' అంటూనే షూస్ విప్పి త్వరగా బాత్రూంలోకి వెళ్లాడు.

తనడిగిన ప్రశ్నకు జవాబు రాకపోవడంతో జానకమ్మ మళ్ళీ అదే ప్రశ్న అక్కడున్న పిల్లలను అడిగింది.

ఇక తప్పదన్నట్లుగా శ్యామలే సమాధానం చెప్పింది.

"ఈరోజు డిసెంబర్ 31వ తేదీ కదా అత్తయ్యగారూ. రేపు రాబోయే కొత్త సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ చేసుకోబోయే ఫంక్షన్. వారి ఫ్రెండ్సంతా క్లబ్బులో జరుపుకోవడానికి ఏర్పాటు చేసారు. మమ్మల్నీ రమ్మని పిల్చారు, వెళ్తున్నాం'' అంది.

"ఓ అట్లాగా. మన పక్కింటి వర్ధనమ్మగారి కొడుకూ కోడలూ వాళ్ళుకూడా ఇలాంటి పార్టీకే నిన్ననే వెళ్లారుట. నాగార్జునసాగర్ దగ్గర ఏదో గెస్ట్ హౌజ్‌లో చేసుకుంటున్నారుట. ఈ పార్టీలలో డాన్సులు, పాటలూ బాగా ఉంటాయట కద మ్మాయ్. వారంరోజులుగా టీవీలో చూపుతున్నారు'' అంది.

ఆమె కళ్లల్లో ఎక్కడో కాస్త ఆశ... తనని కూడా ఆ పార్టీకి తీసుకువెళ్తే బాగుండునన్నట్లుగా కనబడుతోంది.

అది కనిపెట్టిన శ్యామల అనేసింది "అక్కడికి మీ వయసు వాళ్లెవ్వరూ రారండీ. మిమ్మల్ని తీసుకువెళ్తే మాకూ ఇబ్బందే మీకూ ఇబ్బందే. రేపు మీరు పక్కింటి వర్ధనమ్మగారితో అన్నమయ్య సినిమాకి వెళ్లిరండి'' అన్నది.

ఆ మాట వింటూనే జానకమ్మ ముఖం చిన్నబోయింది.

ఇంతలో కృష్ణమూర్తి రెడీ అయి గదిలోంచి బయటకువచ్చాడు.

"అమ్మా! మేము పార్టీ నుండి వచ్చేసరికి రాత్రవుతుంది. సుమారు ఒంటిగంట ప్రాంతంలో వస్తాము.

మేం వెళ్లగానే నువ్వు భోజనం చేసి పడుకో. మేం బయటనుండే డోర్ లాక్ చేసుకుని వెళ్తాం. మళ్లీ నిన్ను లేపాల్సిన అవసరం ఉండదు'' అంటూనే బయటకు వెళ్లిపోయాడు కృష్ణమూర్తి భార్యాపిల్లలను తీసుకుని.

వాళ్ళు వెళ్లిన వైపు అలాగే నిస్తేజంగా చూస్తూ నిలబడిపోయింది జానకమ్మ.

కాసేపటికి తనంతగా తనే సర్దుకుని డైనింగ్ టేబుల్ పైన శ్యామల తనకోసం హాట్‌ప్యాక్‌లో సర్ది పెట్టిన భోజనం తినేసి తన గదిలోకి వెళ్లి పడుకుంది.

ఆ రోజు రాత్రి ప్రతి నగరంలోనూ ఎంతో సందడిగా ఉంది. హోటళ్ళు, క్లబ్బులు, రిసార్ట్స్ అన్నీ జనంతో నిండి, విద్యుద్దీపాలు, పూలతో అలంకరించబడి ఎంతో సందడిగా కళకళలాడుతూ ఉన్నాయి.

కానీ ఎంతమంది ఇలాంటి జానకమ్మా, వర్ధనమ్మాలాంటి వాళ్ళు ఒంటరిగా తమ ఇంట్లో తాము బందీలుగా ఉన్నారన్నది ఎంతమంది మదిలో మెదుల్తుంది అన్నది జవాబులేని ప్రశ్నే అవుతుంది.

***

జానకమ్మగారికి కృష్ణమూర్తి ఒక్కడే కొడుకు. ఆమె భర్త గుండెపోటుతో పోయినా ఆమె ఏమాత్రం అధైర్యపడకుండా భర్త మిగిల్చిన ఆస్తినీ, ఉన్న ఒక్క కొడుకునూ ఎంతో జాగ్రత్తగా సంరక్షించింది.

కొడుకు చదువుకుని ఉద్యోగస్థుడు అవగానే తమ దగ్గర బంధువులమ్మాయి శ్యామలని ఇష్టపడి కోడలిగా చేసుకుంది. కృష్ణమూర్తి ఆంధ్రా బ్యాంకులో బ్రాంచి మేనేజరుగా పని చేస్తున్నాడు. శ్యామల సత్యం కంప్యూటర్స్‌లో జాబ్ చేస్తోంది. వాళ్లిద్దరూ అన్యోన్యంగా తన కళ్లెదురుగా తిరుగుతుంటే చూస్తూ సంతృప్తిగానే తన శేషజీవితాన్ని గడుపుతూ వస్తున్నది.

కానీ ఇలాంటప్పుడే జానకమ్మ మనసు చిన్నబోతుంది. తనకు కూడా వాళ్లతో వెళ్లాలని కోరికగా ఉంటుంది.

వాళ్లెక్కడకు వెళ్లినా తను ఒంటరిదాన్నన్న భావన ఆమెను పీడిస్తుంది. ఇలాంటి సమస్య తన ఒక్కదానికేకాదు, తన చుట్టుపక్కల ఎంతోమంది అనుభవిస్తున్నదే.

కానీ ఆమెకు విచక్షణా జ్ఞానం ఉండడంవలన తన కోరికను బయటకు వెల్లడించకుండా మౌనంగా దిగమింగుకుంది.

***

క్లబులో పార్టీ అయిన తరువాత రాత్రి ఇంటికి వెళ్ళే దోవలో శ్యామల భర్తతో అంది-

"ఏమండీ! మనమిలా ఎక్కడికైనా వెళ్లినప్పుడు ఈమధ్య మీ అమ్మగారు చాలా అసహనంగా వుంటున్నారు. ఇంకా ఈ కాలంలో కూడా నాకు ఇలా సంజాయిషీలు చెప్పుకుంటూ పోవడం చాలా చిరాగ్గా వుంది. మనకూ ఆవిడకూ మధ్య తరం అంతరం ఉందనీ, తరం మారిందనీ ఆ పెద్దావిడ గ్రహించుకుని మెలగాలండీ'' అన్నది నసిగినట్లుగా.

మూర్తి సమాధానమేమీ ఇవ్వకుండా ఈ మాటలు కార్లో వెనుక సీట్లో కూర్చున్న పిల్లలు వింటున్నారేమోనని వెనక్కి తిరిగి చూసాడు. వాళ్ళు సీట్లో హాయిగా నిద్రపోతున్నారు.

అది కనిపెట్టిన శ్యామల "నాకామాత్రం ఆలోచన లేదనుకున్నారా! వాళ్ళు పడుకున్నారని చూసే మాట్లాడుతున్నాను'' అంది.

"చూడు శ్యామలా! ఆవిడ అసహనం ప్రదర్శిస్తుందేగానీ పట్టుబట్టి మన వెంట వస్తానని అనలేదుగా. ఆమె ఆ తరం మనిషిగా అసహనం ప్రదర్శిస్తే మనం ఈ తరం మనుషులుగా పట్టించుకోకుండా ఉందాం.

జీవితంలో ఇలాంటి చిన్న సమస్యల గురించి పట్టించుకుని బుర్ర పాడు చేసుకోవద్దు. కమాన్ ఛీయర్ అప్" అన్నాడు మూర్తి.

ఆ రోజు మూర్తి ఇలాంటి ఆర్గ్యుమెంట్స్‌తో తన మూడ్‌ని పాడు చేసుకోదల్చుకోలేదు.

ఎందుకంటే ఆ పార్టీలో జరిగిన మేడ్ ఫర్ ఈచ్ అదర్ కాంపిటీషన్‌లో మూర్తి, శ్యామల విన్నర్స్‌గా వారంరోజులు సింగపూర్ ప్యాకేజీ ట్రిప్ టిక్కెట్స్ ప్రైజ్‌గా గెలిచారు.


ఆ సంతోష సమయంలో ఇంత చిన్న విషయం ముందర వేసుకుని ఇరిటేట్ కాదల్చుకోలేదతను.

మూర్తి, శ్యామల ఆ మర్నాటి నుంచే సింగపూర్ ట్రిప్‌కి ప్లాన్ చేసుకోసాగారు. ఆ వారంరోజులూ పనిమనిషి సాయంతో పిల్లలను చూసుకోవడానికి జానకమ్మగారు సంతోషంగా ఒప్పుకున్నారు.

వాళ్లిద్దరికీ లీవు కూడా శాంక్షనయింది.

వాళ్ల ట్రిప్పు వారం రోజులూ చాలా సరదాగా గడిచాయి.

సింగపూర్ నుండి



## పెళ్ళిచూపులు

''ఏం చెప్పావే వాళ్ళు అలా పారిపోతున్నారు?'' పెళ్ళి చూపులకొచ్చిన వారిని చూస్తూ కంగారుగా సౌమ్యని అడిగింది రమ్య.

''పెళ్ళికొడుకు మీ హాబీస్ ఏంటని అడిగితే ఫైటింగ్, టీవీ చూడడం అని చెప్పానంతే'' నవ్వుతూ చెప్పింది సౌమ్య.

## కృతజ్ఞత

''మీ కాలేజీ బిల్డింగ్ నేను ఓపెనింగ్ చేయడమేమిటండీ?'' ఆశ్చర్యంగా ప్రిన్సిపాల్‌ని అడిగాడు కనకారావు.

''ఐదేళ్లనుంచీ ఇంటర్ ఫెయిలవుతూ మీ అబ్బాయి కట్టిన ఫీజులతోనే ఈ బిల్డింగ్ కట్టుకున్నాను. ఆ కృతజ్ఞతతోనే మిమ్మల్ని ఓపెనింగ్ చేయమంటున్నాను'' చెప్పాడు ప్రిన్సిపాల్.

## సానుభూతి

''రాజ్యం! ఎందుకలా ఆ గుడ్డి అమ్మాయిని చూసి ఏడుస్తున్నావు? ఆ అమ్మాయి లోకాన్ని చూడలేదనా?'' అడిగాడు రామారావు తన భార్య రాజ్యలక్ష్మిని.

''కాదండీ. ఆ అమ్మాయి టీవీ సీరియల్స్ చూసే భాగ్యానికి నోచుకోలేదని నా బాధ'' ఏడుస్తూ చెప్పింది రాజ్యలక్ష్మి.

**-కె.చంద్రకళ** (విల్లివాక్కం)


## మళ్ళీ పెళ్ళి

''నా ఇద్దరు భార్యలతో వేగలేక చస్తున్నా. ఏదో ఒక దారి చూసుకుంటాను'' అన్నాడు సుబ్బారావు.

''సన్యాసం తీసుకుంటావా?'' అడిగాడు రామారావు.

''కాదు. ఇంకో పెళ్ళి చేసుకుంటాను.''

**-షేక్ అస్లాం షరీఫ్** (శాంతినగర్)




వచ్చిన తరువాత శ్యామలా, మూర్తి, పిల్లలు, జానకమ్మ మళ్ళీ వాళ్ళ బిజీ రొటీన్ వర్క్‌లో పడిపోయారు.

★★★

ఇలాగే ఐదారేళ్ళు గడిచాయి. పిల్లలు టీనేజ్ లోకి వచ్చారు.

జానకమ్మగారికి ఒంట్లో ఓపిక సన్నగిల్లింది.

మూర్తి, శ్యామల ఉద్యోగాలలో ఇంకా పై స్థాయిలకెదిగారు.

ప్రతీ సంవత్సరం లాగానే డిసెంబర్ 31వ తేదీ దగ్గరకు వచ్చింది.

మళ్లీ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలకడానికి మూర్తి, వాళ్ళ ఫ్రెండ్స్ ప్లాన్ చేసుకుంటున్నారు.

"ఎప్పుడూ ఇక్కడే రొటీన్‌లా బోరు కొడుతుంది మూర్తీ. ఈసారి వైజాగ్ దగ్గర భీమిలీ గెస్ట్ హౌజ్ బుక్ చేసుకుని అందరం సరదాగా అక్కడ కొత్త సంవత్సరం సెలబ్రేట్ చేసుకుందాం'' అని మూర్తి ఫ్రెండ్ ముకుందరావు ప్రపోజ్ చేసాడు. దానికి అందరూ సరేనని ఒప్పుకున్నారు.

ఆ రాత్రి డిన్నర్ చేసేటప్పుడు డైనింగ్ టేబుల్ వద్ద మూర్తి ఆ విషయాన్ని శ్యామలకూ, పిల్లలకూ చెప్పాడు.

ఈ విషయం వింటూనే శ్యామల సంతోషంతో "మనం తప్పకుండా వెళ్దామండీ. బిజీ సీజను కదా. ట్రైన్ టిక్కెట్స్ త్వరగా బుక్ చేయాలేమో. మనవీ, పిల్లలవీ నాలుగు టిక్కెట్స్ బుక్ చేయమని ముకుందరావు అన్నయ్యగారికి రేపు ఉదయానే చెప్పండి'' అంటూ ఏదో గుర్తుకు వచ్చినట్లుగా జానకమ్మగారివైపు చూసింది.

ఆ నాలుగు టిక్కెట్లన్న మాట వింటూనే చెప్పలేనంత నిరాశగా వున్న జానకమ్మగారి ముఖ కవళికల్ని గమనించనట్లుగానే-

"కావాలంటే ఈసారి పక్కింటి వర్ధనమ్మగారిని అత్తయ్యకి తోడుగా ఆ నాలుగురోజులూ మనింట్లోనే ఉండమందాంలెండి'' అంది ఎంతో దయ తల్చినట్లుగా.

ఆ తరువాత భోజనం చేసి అందరూ ఎవరి గదుల్లోకి వాళ్ళు వెళ్లిపోయారు.

అర్ధరాత్రి శ్యామలకు బాగా దాహం వేసి మెలకువ వచ్చింది.

మంచినీళ్ళు తాగడానికి లేచి డైనింగ్ రూమ్‌లో ఫ్రిజ్ వద్దకు వచ్చి బాటిల్ తీసుకుని నీళ్ళు తాగుతూ జానకమ్మ గదివైపు చూసింది.

బెడ్‌లైట్ వెలుతురులో జానకమ్మ మంచంపై తన భర్త ఫొటో వైపు చూస్తూ ఏదో ఆలోచిస్తున్నట్లుగా కూర్చుని వుంది.

శ్యామలకు ఒక్కసారిగా కోపం ముంచుకొచ్చింది.

'ఆహా ఇంకేం మేము మళ్ళీ న్యూఇయర్‌కు వైజాగ్ తీసుకెళ్ళడంలేదన్న దుగ్ధ కాబోలు. ఛీ... ఈవిడ అన్నిటికీ అడ్డంగా వుంది. ఏ హోమ్ ఫర్ ఏజ్డ్‌లోనో జాయిన్ చేయాలనిపిస్తుంది' కసిగా అనుకుంది శ్యామల.

కానీ తన పిల్లలను కంటికి రెప్పలా చూసుకోవడంవల్లనే తను సింగపూర్ ట్రిప్ సరదాగా వెళ్లగలిగిందని, అలాంటి దుగ్ధ మనసులో వుండి వుంటే ఆమె తన పిల్లలను చూసుకుంటాను అని ఉండేది కాదనే ఆలోచన అప్పుడు శ్యామల మదిలోకి రాలేదు.

ఇలా ఏరు దాటి తెప్ప తగలేసే రకం వాళ్ళు ఎంతోమంది వుంటారు. శ్యామల నీళ్ళ బాటిల్ ఫ్రిజ్‌లో పెట్టేసి తిరిగి తన గదిలోకి వెళ్తుంటే పిల్లల గదిలో లైటు వెలగడం కనబడింది.

పాపం అర్ధరాత్రి వరకు చదువుతూ లైటార్పడం మరచి అలాగే పడుకున్నట్టున్నారు అనుకుంటూ లైట్లు ఆర్పడానికి వెళ్ళబోయింది. కానీ సన్నగా ఏవో మాటలు విన్పిస్తున్నాయి. అందులో మమ్మీ, డాడీల ప్రస్తావన రావడంతో ఒక్క క్షణం ఆగింది. లోపల శ్యామల కొడుకు సంజయ్, కూతురు దీపిక స్టడీ టేబుల్ పైనవున్న కంప్యూటర్‌లో ఏవో గేమ్స్ ఆడుతూ మాట్లాడుకుంటున్నారు.

"ఏయ్ దీపూ! మమ్మీ డాడీలు ఈసారి న్యూఇయర్‌కి కూడా ఏదో స్టుపిడ్ ప్రోగ్రామ్ ప్లాన్ చేస్తున్నట్టున్నారు'' అంటున్నాడు సంజయ్.

"అవును సంజూ. నాకైతే ఈ చెత్త ప్రోగ్రాములకు అస్సలు వెళ్లాలని ఉండదు. ఊరికే మమ్మీ డాడీ, ఆంటీలు, అంకుల్స్‌తో సుత్తి టాపిక్స్ మాట్లాడడం బోరు కొడుతూ కూర్చోవడం నాకైతే నచ్చడంలేదు'' అన్నది దీపిక.

"నాకైతే మా ఫ్రెండ్స్‌తో ఏ డిస్కో థెక్‌లకో వెళ్లడం నచ్చుతుంది'' అన్నాడు సంజయ్.

"అలాగైతే మమ్మీతో చెప్పొచ్చుగా'' అంది దీపిక.

"అదేదో నువ్వే చెప్పొచ్చుగా''

"ఆహా! చెప్పి ఆ సుత్తి తిట్లు ఎవడు తింటాడ్రా బాబూ. వాళ్ళయితే హాయిగా వాళ్లిష్టమొచ్చినట్లు ప్లాన్ చేసుకుంటారు.

నానమ్మని ఎక్కడికీ తీసుకెళ్లరు. మనకేమో

అన్నీ బలవంతపు ప్రోగ్రామ్స్ అంటగడతారు. నేనైతే ఈసారి తెగేసి చెబుదామనుకుంటున్నానే బాబూ ఆ పిచ్చి పార్టీల సుత్తి భరించడం కన్నా ఈ తిట్ల సుత్తే నయం. ఒక్కసారి విని దులిపేసుకో వచ్చు.''

"మమ్మీ ఎప్పుడూ నానమ్మతో మీరు వర్ధనమ్మగారితో సినిమాకు వెళ్లండి, ఎదురింటి సుశీలమ్మగారితో గుడికి వెళ్లండి అంటూ ఉంటుంది కదా.

అలాగే మనల్ని కూడా మీ ఫ్రెండ్స్‌తో ఎక్కడి కయినా వెళ్లండి అంటే ఎంత బాగుంటుందో అన్పిస్తుందిరా సంజూ!''

ఆ మాటలు వింటున్న శ్యామలకి ఒక్కసారిగా తన కాళ్లకింద భూమి బద్దలయినట్లుగా, ప్రపంచమంతా గిర్రున తిరిగినట్లుగా అన్పించింది. ఇక విన్నది చాలనుకుంది.

ఇంకా అక్కడే ఉంటే ఇంకేం వినాల్సి వస్తుందో అన్నట్లుగా చటుక్కున వెనక్కు తిరిగింది. వెనక్కు తిరిగిన శ్యామల చీకట్లో అక్కడ తన వెనకాలే నిలబడిన మూర్తిని చూసి భయంతో అరవబోయింది. అది ముందే ఊహించిన మూర్తి ఆమె పెదాలను మూసి మెల్లగా గదిలోకి తీసుకెళ్లాడు.

"కూర్చో శ్యామలా! కాస్త రిలాక్స్ అవ్వు'' అంటూ ఆమెను మంచంపై కూర్చోబెట్టి కాస్త ఫ్యాన్ స్పీడ్ పెంచాడు.

శ్యామలకు దుఃఖం ఆగడంలేదు. ఏడవసాగింది.

"ఏయ్ శ్యామూ! ఎందుకేడుస్తావు? ఇప్పుడేం జరిగిందని?'' అంటూ సముదాయించబోయిన మూర్తితో-

"ఎలా ఊరుకోమంటారు. అసలు మీరు వాళ్లేం మాట్లాడుతున్నారో వింటేకదా నా బాధ మీకు అర్థమయ్యేది.''

"నువ్వు విన్నదంతా నేనూ విన్నాను. నేను నీళ్ళు తాగుదామని లేచి వస్తుంటే నువ్విక్కడ నిలబడడం చూసి వచ్చి నీ వెనకాలే నిలబడ్డాను. అంతా విన్నాను.

అయితే ఇప్పుడు ఏం కొంపలు మునిగాయని! మనకూ మన పేరెంట్స్‌కీ మధ్య ఎలాంటి జనరేషన్ గ్యాప్ ఉందో మనకూ మన పిల్లలకూ మధ్య అలాంటి గ్యాపే వుంటుంది కదా! ఈ జనరేషన్ గ్యాప్ అనేది ప్రతి తరానికి తప్పదు. కాకపోతే నేను ముందుగానే ప్రిపేర్ అయ్యాను కాబట్టి తట్టుకోగలిగాను.

నువ్వు ఇలాంటి సమస్యను నీ విషయంలో ఊహించలేదు కాబట్టి ఇంతలా బాధపడ్తున్నావు. తరానికీ తరానికీ మధ్య అంతరాలు ఉంటాయన్నది సత్యమే.

కానీ మనము మాట్లాడే ప్రతి మాటనీ, చేసే ప్రతి పనినీ వెయ్యి కళ్ళు గమనిస్తాయని ఆలోచించి జీవితంలో వేసే ప్రతి అడుగూ ఆచితూచి వెయ్యాలని'' సావ్యంగా చెప్తున్న మూర్తిని చూస్తుంటే ఆమెకి అతడొక వేదాంతిలా అన్పించాడు.

***

ఉదయం అందరూ డైనింగ్ టేబుల్‌పై కూర్చుని బ్రేక్‌ఫాస్ట్ చేస్తుండగా ఫోన్ మోగింది. శ్యామల వెళ్లి ఫోన్ తీసింది.

అవతల నుండి మాట్లాడుతున్న వ్యక్తి ముకుందరావు .

"వైజాగ్‌కి ఎన్ని టిక్కెట్లు బుక్ చేయమంటారమ్మా'' అని అడిగాడు.

"మేము వైజాగ్ రావడం లేదండీ. మా ఫ్యామిలీకి టిక్కెట్స్ బుక్ చేయకండి అన్నయ్యగారూ'' అంటూ అవతలి వ్యక్తికి ఇంకేం మాట్లాడే ఛాన్స్ ఇవ్వకుండా ఫోన్ పెట్టేసింది.

ఆ మాట అంటూనే ఇటు పిల్లల ముఖాలవైపు చూసింది.

ప్రోగ్రాం కాన్సిల్ అయిందన్న సంతోషం వాళ్ల ముఖాల్లో ప్రస్ఫుటంగా కనబడుతోంది.

ఇప్పుడు శ్యామల మనసులో వైజాగ్ వెళ్లలేకపోతున్నానన్న బాధ ఏమాత్రం లేదు. పిల్లల ముఖాల్లో సంతోషం చూసిన శ్యామలకు మూర్తి చెప్పిన జనరేషన్ గ్యాప్ అంటే ఏమిటో సరిగ్గా అర్థమయినట్లనిపించింది. నిజమే. తనకు అత్తయ్యగారికి ఎంత దూరం వుందో తనకూ తన పిల్లలకూ మధ్య అంతే దూరం ఉంటుందన్న జ్ఞానం తనకెందుకు లేకపోయింది.

రాత్రి తను అత్తయ్యగారికి తనపట్ల అసూయ వుందని ఎంత నీచంగా ఎలా ఆలోచించగలిగింది?

అది తల్చుకున్న శ్యామలకు జానకమ్మ పట్ల జాలితో కళ్లు చెమర్చాయి.

అదీగాక జానకమ్మ శేష జీవితంలో తన భవిష్యత్తు అద్దం పట్టినట్లుగా కనబడింది. అది తల్చుకున్న శ్యామల రాబోయే కాలంలో తన జీవితంలో అతి సహజంగా జరిగే మార్పులను తేలికగా తట్టుకునే స్వభావాన్ని అలవర్చుకోవాలని నిర్ణయించుకుంది.

★

# పందుల పరమానందం

మనుషుల వలె పందులకూ్కడా వినోదం, క్రీడలు కావాలట. రైతులు వారి పందులకి సౌకర్యాలు తరచూ విధిగా కలుగజేయాలని ఇంగ్లండులో ఒక చట్టం ఉంది! వాటికా ఏర్పాట్లు కనుక చేయలేదని అధికారులకి కనుక తెలిస్తే ఆ రైతులు 2500 పౌండ్లు జరిమానా కట్టాల్సి వస్తుందిట. పందులకి 'బోరు' కొట్టినప్పుడు అవి ఒక దానితో ఇంకొకటి పోట్లాడుకుంటాయట. అలాంటి పరిస్థితులు రాకముందే వాటిని పాలించే రైతులు గ్రహించుకొని వాటికి ఏ ఫుట్‌బాల్, మెటల్ చైన్స్, గడ్డితాళ్లో ఏర్పాటు చేయాలి. అవి దొరికినప్పుడు తమకిష్టమైన క్రీడలలో తేలియాడి ఆ పందులు చిందులు వేస్తాయట.

# బురఖాల పెళ్లి వారు!

ఈ మధ్య ఇజ్రాయిల్‌కి వలస వచ్చిన ఒక అర్జెంటీనా యువజంటకి పెళ్లి జరిగినప్పుడు ఎన్నో దేశాల ఆచారాల లాగునే వాళ్ల వాళ్లు చాలా మంది పెళ్లికి తరలి వచ్చారు. అయితే పెళ్లి కానుకలతో పాటు ప్రతి ఒక్కరూ బురఖాలని కూడా తెచ్చుకున్నారుట. ఎందుకంటే పక్కనున్న ఇరాక్‌లో యుద్ధహోమం జరుగుతుంది. విషవాయువులు ఎప్పుడు వచ్చి తమని చుట్టుముడతాయోనని భయపడి వాళ్లు తమ ప్రాణరక్షణ కోసం ముక్కుకడ్డం పెట్టుకోడానికి 'సార్స్ బురఖా'ల్లాంటివి రెడీగా తెచ్చి పెట్టుకున్నారుట. తప్పేముంది? ఎవరి జాగ్రత్త వారిది! ప్రమాదం వస్తే ఎవరో పరాయి దేశం వారని వదిలిపెట్టరు కదా! గ్లోబలైజేషన్‌లో 'ప్రాణాలు తీయటం', 'ప్రాణాలు పోవటం' కూడా అంతర్భాగాలే ఇప్పుడు!

– తటవర్తి రామచంద్రరావు

